# ప్రభుత్వ బీమా పథకాలను వినియోగించుకోవాలి



విశాలాంధ్ర - గుర్ల: ప్రభుత్వం అమలు చేస్తున్న జన సురక్ష బీమా పథకాలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని లీడ్ బ్యాంక్ (స్టేట్ బ్యాంక్) మేనేజర్ వివి రమణమూర్తి, డీసీసీబీ జనరల్ మేనేజర్ కెవివిఆర్ఎస్ సత్యనారాయణ సూచించారు. మండలంలోని ఆనందపురం గ్రామంలో జన సురక్ష పథకాలపై గ్రామస్తులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల్లో బ్యాంక్ ఖాతాదారులు చేరాలన్నారు. గుర్ల సహకార బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ హరికేశవరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎ.శ్రీనివాస నాయుడు, గ్రామ సర్పంచ్ మీసాల సత్యవతి, గ్రామస్తులు పాల్గొన్నారు.